# జాతీయాదాయ పంపకంలో పెరుగుతున్న అసమానత

**పట్టిక :**

**జాతీయాదాయ పంపకం 1980-2014**

| జనాభా | జాతీయాదాయంలో వాటా% |
|---|---|
| క్రింది 50% | 11 |
| మధ్య 40% | 23 |
| పై 9% | 37 |
| పై 1% | 29 |
| పై 0.1% | 12 |

ఆర్థికవేత్తలు లూకాస్ ఛాన్సెల్, థామస్ పిక్కెటీలు భారత్‌లో పన్నులు, జాతీయపద్దుల ఆధారంగా జాతీయాదాయ పంపకం తీరును పరిశీలించారు. ఆ పరిశీలనలో తేలిన అంశాల ప్రకారం జాతీయాదాయ పంపకంలో అసమానతలు నానాటికీ పెరుగుతున్నాయి.

దేశ జనాభాలో క్రిందనున్న 50శాతం మందికి జాతీయాదాయంలో 11శాతం మాత్రమే చేరు తున్నది. జనాభాలో 0.1శాతంగా వున్న దాదాపు 8 లక్షలమంది ధనాఢ్యులు జాతీయాదాయంలో 12 శాతాన్ని పొందుతున్నారు. అదే 1 శాతంగా వున్న ధనవంతులు 29 శాతం పొందుతున్నారు. మరో మాటల్లో చెప్పాలంటే దేశంలో 90 శాతం మంది ప్రజలు జాతీయాదాయంలో 34 శాతం (మూడవ వంతు), 10 శాతం ధనాఢ్యులు 66 శాతం వాటా పొందుతున్నారు.

40 శాతంగా వున్న మధ్యతరగతి వర్గాలు జాతీయాదాయంలో 23 శాతం పొందుతున్నారు. నూతన ఆర్థిక విధానాల తర్వాత వీరి ఆదాయాలు పెరిగినట్లు కన్పించాయి. నిజ ఆదాయంలో 2000 సం॥నాటికి మధ్యతరగతి వర్గాలు, ధనాఢ్యులు జాతీయాదాయంలో చెరి 40 శాతం పొందారు. 2014 నాటికి వీరి వాటా 23 శాతానికి తగ్గింది.

సగటు తలసరి ఆదాయంలో చూసినా, ఒక శాతంగా వున్న ధనాఢ్యుల తలసరి ఆదాయం, సగటుకంటే 22 రెట్లు ఎక్కువుంది. ఇది గత మూడున్నర దశాబ్దాలుగా ఏడాదికి సగటున 8 శాతం చొప్పున పెరుగుతున్నది.

ఇక 50 శాతంగా వున్న పేదల తలసరి ఆదాయం, సగటు తలసరి ఆదాయంకంటే మూడవ వంతు తక్కువగా వుంది. వీరి నిజ ఆదాయం, ఏడాదికి సగటున 2 శాతంకంటే లోపుగా పెరుగు తున్నది.

**(వివరాలు : బిజినెస్ స్టాండర్డు**
**11-9-2017 నుండి)**

ㅇㅇㅇㅇㅇㅇ